క్లుప్తంగా

బోరు మోటారు ప్రారంభం

నాగిరెడ్డిపేట: మండలంలోని బెజుగం చెరువుతండాలో జడ్పీ నిధులతో ఏర్పాటు చేసిన బోరుమోటారును జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. తండాలో నీటి ఎద్దడిని తీర్చేందుకు రూ. లక్షా20వేల జడ్పీ నిధులతో బోరు బావి తవ్వకం పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో బొల్లారం ఉపసర్పంచ్ ధర్మవీర్, తాండూర్ సొసైటీ డైరెక్టర్ కిషన్‌నాయక్, నాయకులు హరిలాల్, తుల్జ్యా, ఫకీరా, బాబు, సాయిలు, ప్రేమ్ పాల్గొన్నారు.

అన్నాసాగర్‌లో..

ఎల్లారెడ్డిరూరల్: అన్నాసాగర్ గ్రామంలో బోరు మోటారును సర్పంచ్ నాగరాజు మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బడీడు పిల్లల గుర్తింపు

లింగంపేట: మండలంలోని మోతె, సురాయిపల్లితండా, పలు గ్రామాల్లో బడీడు పిల్లల సర్వేను మంగళవారం నిర్వహించినట్లు సీఆర్పీలు తెలిపారు. కొందరు చిన్నారులు కొన్ని రోజులుగా బడికి వెళ్లకపోవడంతో వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి చదువు ప్రాధాన్యతను వివరించినట్లు పేర్కొన్నారు. అనంతరం బడీడు పిల్లలను బడిలో చేర్పించినట్లు చెప్పారు. వారి వెంట హెచ్‌ఎం కృష్ణప్రసాద్, విజయ్, గంగాధర్, సంగాగౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఎల్లారెడ్డిరూరల్: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో విద్యనభ్యసించేందుకు విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సాయిబాబా మంగళవారం తెలిపారు. 2023–2024 ఏడాదిలో 5వ తరగతి పూర్తి చేసిన వారు పరీక్షకు అర్హులని అన్నారు. వీరితో పాటు 7 నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు అడ్మిషన్లు పొందేందుకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 22వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 7న అర్హత పరీక్ష ఉంటుందని అన్నారు. మెరిట్ ఆధారంగా అడ్మిషన్ ఉంటుందని అన్నారు.

ముగ్గుల పోటీలు

సదాశివనగర్: మండలంలోని గురుకుల కళాశాలలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ రాధిక తెలిపారు. అనంతరం ఉత్తమ ముగ్గులు వేసిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ రేణుక, అకాడమిక్ కో–ఆర్డినేటర్ వనజ, కల్చరల్ కమిటీ కో–ఆర్డినేటర్ ఉదయిని, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

మాచారెడ్డి: ఆలయ నిర్మాణానికి దాతలు ఇచ్చిన భూమిని కబ్జా చేసి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి ఇష్టానుసారంగా వాడుకుంటున్న వాటిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు నౌసిలాల్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మండల ప్రధాన కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి, శ్యామ్ సుందర్‌రెడ్డిలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎంపీపీ నర్సింగరావు ఆలయ స్థలంలో నిర్మించిన 20షెట్టర్లకు గాను తన కుటుంబ సభ్యులకు నాలుగు,అనుచరులకు 16 కేటాయించుకొని తమ పబ్బం గడుపుతున్నారని ఆ రోపించారు. అధికారులు స్పందించి కబ్జా దా రులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఫిర్యాదులను నిర్భయంగా అందించాలి

ఎల్లారెడ్డి: వినియోగదారులు తమ ఫిర్యాదులను నిర్భయంగా అందించాలని విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక చైర్మన్ రామకృష్ణ, ఫైనాన్స్ మెంబర్ కిషన్ అన్నారు. ఎల్లారెడ్డి విద్యుత్ శాఖ డీఈ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల, పరిష్కారవేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక చైర్మన్ రామకృష్ణ, ఫైనాన్స్ మెంబర్ కిషన్ హాజరై ఫిర్యాదులను స్వీకరించారు. ఎల్లారెడ్డి, లింగంపేట, నాగిరెడ్డిపేట మండలాలకు సంబంధించి 27 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఈ గణేశ్, ఏఈ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన

నిజాంసాగర్: హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన తెలంగాణ జానపద కళా ప్రదర్శనలో మహమ్మద్‌నగర్ మండలం నర్వ గ్రామానికి చెందిన యువకులు ఆకట్టుకున్నారు. అనంతరం కళాకారులను సర్పంచ్ గొర్గంటి గంగామణి రాములు, సొసైటీ వైస్ చైర్మన్ నర్సింహులు, మాజీ సర్పంచులు రాజేశ్వర్‌గౌడ్, గొల్ల గోపాల్ అభినందించారు.

ఆర్టీసీ డిపోలో వనభోజనాలు

కామారెడ్డి టౌన్: కామారెడ్డి ఆర్టీసీ డిపో ఆవరణలో మంగళవారం వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. డిపో పరిధిలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది భోజనాలు చేశారు. నిజామాబాద్ రీజినల్ డిప్యూటీ ఆర్‌ఎం సరస్వతి, డిపో మేనేజర్ ఇందిరా పాల్గొని భోజనాలు వడ్డించారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు లింగమూర్తి, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

చదును చేసి వదిలేశారు

- మూణ్నాళ్లముచ్చటగా మిగిలిన డబుల్ బీటీ రోడ్డు పనులు
- ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తేనే పనులకు మోక్షం అంటున్న అధికారులు
- డబుల్ పనులు జరుగుతాయని ఎన్నో కలలు కన్న స్థానికులు
- ఎమ్మెల్యే దృష్టి సారించాలంటున్న గ్రామప్రజలు



సదాశివనగర్‌లో డబుల్ రోడ్డు నిర్మాణం కోసం చదును చేసి వదిలేసిన రోడ్డు

సదాశివనగర్(ఎల్లారెడ్డి): అరవై ఏళ్ల కల నెరవేరబోతుందని మండల కేంద్ర ప్రజల ఆశలు అడియాశలుగానే మిగిలిపోయింది. గత ప్రభుత్వంలో నాటి ఎమ్మెల్యే జాజాల సురేందర్ మండల కేంద్రంతో పాటు అడ్లూర్‌ఎల్లారెడ్డిలో డబుల్ బీటీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడానికి శంకుస్థాపనలు చేశారు. దీంతో పనులు కూడా చకాచకా చేపట్టారు. మండల కేంద్రంలో బ్రిడ్జి నుంచి మొదలుకొని ప్రభుత్వ పాఠశాల గేట్ వరకు రోడ్డును ఇరువైపులా చదును చేశారు. ఈ పనుల వల్ల పైప్‌లైన్‌లు ధ్వంసం కావడంతో ప్రజలు ఓపికతో తమకు ఇంటి ముందు నుంచే బీటీ రోడ్డు అవుతోందని పైప్‌లైన్‌లకు మరమ్మతులు చేయించుకున్నారు. ఇక రోడ్డు కావడం కాయం అనుకున్న సందర్భంలోనే ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పనులకు బ్రేక్ పడింది. దీంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచి పోయాయి. ఇంతలోనే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. దీంతో గత ప్రభుత్వం హయాంలో చేపట్టిన శంకుస్థాపనలకు నిధులు విడుదల చేయడంలో ముందుకు రావడం లేదనే విషయం స్పష్టమౌతోంది. సదాశివనగర్ మండల కేంద్రంలో డబుల్ బీటీ రోడ్డు నిర్మాణం కోసం రూ.3కోట్ల 40 లక్షలు, అడ్లూర్ ఎల్లారెడ్డి డబుల్ బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2కోట్ల 40లక్షలు మంజూరు కాగా వాటికి టెండర్లు సైతం పూర్తయ్యాయి. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేస్తేనే పనులు చేసే అవకాశం ఉంటుంది. కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు రాకపోవడంతో పనులకు బ్రేక్ పడ్డట్లు అయింది. ప్రభుతం ఏదైనా రోడ్డు నిర్మాణానికి మంజూరు చేసిన నిధులతో పనులు చేయించాలని మండల కేంద్ర ప్రజలు కోరుతున్నారు.

త్వరగా పనులు చేపట్టాలి



రెండు నెలల క్రితం ప్రారంభించిన డబుల్ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి. డబుల్ రోడ్డు నిర్మాణం వల్ల ప్రజలకు మేలు జరుగుతుంది. పనులు నిలిపి వేయడం సరికాదు. వెంటనే పూర్తి చేయాలి.

– సీహెచ్ శ్రీనాథ్‌రెడ్డి, సదాశివనగర్

పూర్తవుతుందని అనుకున్నాం



మండల కేంద్రంలో తప్పకుండా డబుల్ రోడ్డు పనులు పూర్తవుతాయనుకున్నాం. చాలా సంతోషించాం. కానీ ఎన్నికల కోడ్ కారణంగా పనులను నిలిపి వేశారు. దీంతో రోడ్డు పూర్తిగా దుమ్ముతో కొట్టుమిట్టాడుతోంది. అధికారులు దృష్టి సారించి పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉంది.

– సాకలి రంజిత్ కుమార్, సదాశివనగర్

నూతన కార్యవర్గం ఎన్నిక



సమావేశంలో మాట్లాడుతున్న సభ్యులు

బీబీపేట: తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఎలక్ట్రిసిటీ అసోసియేషన్ కామారెడ్డి డివిజనల్ నూతన కమిటీని రీజినల్ బాడి ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జె. అశోక్ , డివిజనల్ సెక్రటరీగా పరికి నర్సింహులు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉడుత రవీందర్, అసిస్టెంట్ సెక్రటరీగా నాంపల్లి, వైస్ ప్రెసిడెంట్‌గా ప్రవీణ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రీజినల్ ప్రెసిడెంట్ శ్రీరాం, రాజేంద్రప్రసాద్, భాస్కర్, శంకర్, మోహన్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

సిద్ధరామేశ్వర ట్రాలీ ఆటో యూనియన్..

భిక్కనూరు: మండలంలోని సిద్ధరామేశ్వర ట్రాలీ ఆటో యూనియన్ యజమానుల నూతన కార్యవర్గం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా బండి సత్యనారాయణ, కోశాధికారిగా కైరం కొండ బాలకుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.



సత్యనారాయణ



కొండ బాలకుమార్

లెదర్‌పార్కు స్థలం పరిశీలన

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి పట్టణ శివారులోని సోమార్‌పేట్ శివారులో లెదర్ పార్కు కోసం కేటాయించిన స్థలాన్ని ఆర్డీవో ప్రభాకర్, తహసీల్దార్ మహేందర్ కుమార్ మంగళవారం పరిశీలించారు. మాజీ మంత్రి నేరేళ్ల ఆంజనేయులు హయాంలో లెదర్ పార్కు ఏర్పాటు కోసం 2003లో 25 ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగిందని లెదర్ పార్కు అధికారులు ఆర్డీవో, తహసీల్దార్‌కు వివరించారు. కలెక్టరుకు నివేదిక పంపి వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాలు ప్రారంభం

లింగంపేట: మండలంలోని మెంగారం, సురాయిపల్లి గ్రామాల్లో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాలను ప్రారంభించినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్, ప్రోగ్రామ్ అధికారి రాజు మంగళవారం తెలిపారు. లింగంపేట పీఏసీఎస్ వైస్‌చైర్మన్ మాకం రాములు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిట్యాలలో..

తాడ్వాయి: తాడ్వాయి మండలంలోని చిట్యాలలో ఎన్‌ఎస్‌ఎస్ క్యాంప్ మంగళవారం కొనసాగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యూసుఫ్ హుస్సేన్, కో–ఆర్డినేటర్ శ్రీకాంత్, సర్పంచ్ కవిత, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నస్రుల్లాబాద్: మండలంలోని మైలారంలో సెవెన్ హిల్స్ ఆస్పత్రి బాన్సువాడ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. సర్పంచ్ ఓంద్ల యశోద, నాయకులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో నమోదు

లింగంపేట: మండలంలోని ఆయా జీపీలో ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఆన్‌లైన్ నమోదును పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ సుధాకర్, ఎంపీవో ప్రభాకరచారి, సిబ్బంది ఉన్నారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కామారెడ్డి టౌన్/ మద్నూర్/భిక్కనూరు: కామారెడ్డి నియోజవర్గంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి బుధవారం పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ ముజీబ్ తెలిపారు. రాజంపేటలో రైతుల వేదిక వద్ద, భిక్కనూర్, దోమకొండ, బీబీపేట్ మండలాల్లో తహసీల్ కార్యాలయాల్లో, మాచారెడ్డిలో రైతు వేదిక వద్ద, కామారెడ్డిలో ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. భిక్కనూర్ మండల కేంద్రంలో నిర్వహించే కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీకి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి రానున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు రెడ్డిగారి రమేశ్‌రెడ్డి తెలిపారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



బాన్సువాడ/ పిట్లం/ ఎల్లారెడ్డి/ ఎల్లారెడ్డి రూరల్/ కామారెడ్డి అర్బన్: బాన్సువాడ పట్టణంలోని కోటగల్లీలో కోట దుర్గామాత క్యాలెండర్‌ను ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఆవిష్కరించారు.

పిట్లం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఎంఈవో దేవీసింగ్ ఆవిష్కరించారు.

హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం క్యాలెండర్‌ను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు.



ఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణి గ్రామంలో టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, రూప్‌సింగ్ ఆవిష్కరించారు.

ఎల్లారెడ్డి మండలంలోని మత్తమాల జడ్పీ ఉన్నత పాఠశాలలో తపస్ క్యాలెండర్‌ను తపస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు పుల్లం రాఘవరెడ్డి ఆవిష్కరించారు.

ఎల్లారెడ్డి పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో సమాచార హక్కు చట్టం క్యాలెండర్‌ను ఆర్డీవో ప్రభాకర్ ఆవిష్కరించారు.

జిల్లా కేంద్రంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ (తెలంగాణ), టీటీయూ గోడ క్యాలెండర్లను డీఈవో రాజు ఆవిష్కరించారు.

ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

కామారెడ్డి అర్బన్: పట్టణంలోని పెద్దబజార్‌లోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస వ్రత ఉత్సవాల్లో భాగంగా బుధవారం అధ్యాయనోత్సవం, గురువారం కుడారై ఉత్సవం, 108 గంగాళాలతో విశేష ప్రసాదం, నైవేద్యం, మంగళహారతులు ఉంటాయని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. 14న స్వామి వారి తిరు కల్యాణం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

గ్రామాల్లో అక్షింతల పంపిణీ



బాన్సువాడ మండలం కొత్తాబాదిలో..



సదాశివనగర్‌లో పంపిణీ చేస్తున్న నాయకులు

జిల్లాలోని అన్ని గ్రామాల్లో అయోధ్య నుంచి వచ్చిన రాముల వారి అక్షింతలను వీహెచ్‌పీ సభ్యులు, బీజేపీ నాయకులు, మండల ప్రజాప్రతినిధులు మంగళవారం పంపిణీ చేశారు. పలుచోట్ల శోభాయాత్ర చేపట్టారు. పంపిణీ చేసిన అక్షింతలకు భక్తులు పూజలు చేశారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్

సంక్షిప్తం

తహసీల్దార్‌కు సన్మానం

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన మహేందర్‌ను పలువురు నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో నాయకులు బాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కుర్మ సాయిబాబా తదితరులు ఉన్నారు.

బాధితుడికి ఫోన్ అందజేత

రామారెడ్డి: మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన నవీన్ అనే బాధితుడికి ఫోన్ అందించినట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. బాధితుడి ఫోన్ పోయినట్లు ఫిర్యాదు చేయడంతో సీఈఐఆర్ సాంకేతిక సహాయంతో ఫోన్‌ను ట్రేస్ చేసి బాధితుడికి అప్పగించినట్లు పేర్కొన్నారు.

హెచ్ఐవీపై కళా ప్రదర్శన

మాచారెడ్డి: ప్రాణాంతక వ్యాధి హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అప్రమత్తంగా ఉండాలని శ్రీ సాయి కళా బృందం సభ్యులు మంగళవారం గజ్యానాయక్ తండా చౌరస్తాలో కళా ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో కళా బృందం టీం లీడర్ సాయిలు, సభ్యులు అశోక్, రమేశ్, సుజాత, శ్రీనివాస్ ఉన్నారు.

నిత్యావసర సరకులు పంపిణీ

పిట్లం: చిన్నకొడప్‌గల్ గ్రామంలో విద్యుదాఘాతంతో ఇళ్లు కోల్పోయిన బాధిత కుటుంబానికి వారధి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు నిత్యా వసర సరకులు, నగదును మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు గోపాల్‌సింగ్ ఠాకూర్, ఉపాధ్యక్షుడు కిషన్, ప్రధాన కార్యదర్శి వై. గోపాల్, సభ్యులు సాయిలు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

నాగిరెడ్డిపేట: నాగిరెడ్డిపేట మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే మండల సమావేశానికి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు హాజరుకానున్నట్లు ఎంపీపీ రాజ్‌దాస్, జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. పలు అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు సమావేశానికి హాజరుకావాలని కోరారు. మండల కో–ఆప్షన్ సభ్యుడు షాహెద్‌పాష, సర్పంచ్ బాల్‌రెడ్డి ఉన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మెలగాలి



సదాశివనగర్: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో మెలగాలని పీఠాధిపతి మచాలే బాబా అన్నారు. మండలంలోని లింగంపల్లి శ్రీ కృష్ణ మందిరం ఆధ్వర్యంలో 'విశ్వశాంతి గీతా జ్ఞాన యజ్ఞం' కార్యక్రమంలో భాగంగా గీతా మంగళవారం ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. హిందూ ధర్మ పరిరక్షణకు గీతా పారాయణం ఎంతో ముఖ్యమైందని అన్నారు. కార్యక్రమంలో బాబుల్ గావ్‌కర్ బాబా, సంగీత ప్రవచకుడు మానశ్శాస్త్రి, డాక్టర్ రాంసింగ్, సారంగ్ బాబా, భక్తులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి బదిలీలు సహజం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈవో



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

బీబీపేట: ప్రతి ఉద్యోగికి బదిలీలు సహజమని ఎంఈవో ఎల్లయ్య అన్నారు. మండల కేంద్రంలోని టీఎస్‌ఎస్ఆర్ బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయులకు మంగళవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేది ఉపాధ్యాయులేనని ఎంఈవో అన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. సమావేశంలో హెచ్‌ఎం రవీంద్రరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వికలాంగుడికి కృత్రిమ కాళ్లు అందించిన ఎమ్మెల్యే



వికలాంగుడికి కృత్రిమ కాళ్లను అందిస్తున్న ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి: పట్టణానికి చెందిన వికలాంగుడు నాగరాజుకు ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు మంగళవారం కృత్రిమ కాళ్లను అందించారు. రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు పోయిన నాగరాజుకు కృత్రిమ కాళ్లను అందజేశారు. కార్యక్రమంలో నాయకుడు రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్ కార్యాలయం తనిఖీ



పిట్లంలో అధికారులతో మాట్లాడుతూన్న ఆర్డీవో భుజంగరావు

పిట్లం: మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయాన్ని ఆర్డీవో భుజంగరావు మంగళవారం తనిఖీ చేశారు. ప్రజాపాలన డేటా ఎంట్రీపై ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఉపతహసీల్దార్ నరేశ్, మండల పంచాయతీ అధికారి బ్రహ్మం, ఆర్ఐ శీతల్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజాపాలన దరఖాస్తు ఆన్‌లైన్ నమోదును పరిశీలించారు. మండల పరిషత్, తహసీల్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



కాటేపల్లిలో టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీడీవో

పెద్దకొడప్‌గల్: మండలంలోని కాటేపల్లిలో సంక్రాంతి సెలవుల సందర్భంగా యువకులు నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఎంపీడీవో రాణి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీవో సూర్యకాంత్, సర్పంచ్ విఠల్ పాల్గొన్నారు.

హన్మాజీపేట్‌లో..



బాన్సువాడ రూరల్: సంక్రాంతి పండుగ సందర్భంగా హన్మాజీపేట్ గ్రామంలో ఏనుగు రవీందర్‌రెడ్డి (ఈఆర్ఆర్) ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం ప్రారంభించినట్లు సర్పంచ్ బోనాల సుభాష్ తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అక్బర్, నాయకులు బోనాల సాయిలు, సంజీవులు, వడ్ల శేఖర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

నంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్



పెద్దకొడప్‌గల్: నంబర్ ప్లేట్ లేని పలు వాహనాలను ఎస్పీ ఆదేశాల మేరకు సీజ్ చేసినట్లు ఎస్సై కోనారెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంజని గ్రామ చౌరస్తాలో వాహనాల తనిఖీ చేపట్టినట్లు పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపే వారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. ఏఎస్సై రాములు, సిబ్బంది పాల్గొన్నారు.

గజ్యా నాయక్ తండాలో..

మాచారెడ్డి: మద్యం తాగి వాహనాలు నడపొద్దని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ సూచించారు. మండలంలోని గజ్యానాయక్ తండా చౌరస్తాలో వాహనాల తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఆయన వెంట సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

తాడ్వాయి: మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై పోలీసులు మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వాహన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనదారులకు, కా రులో సీటు బెల్టు, హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులకు జరిమానా విధించినట్లు పేర్కొ న్నారు. పలువురు వాహనదారుల నుంచి పెండింగ్ చలాన్లు కట్టేలా చర్యలు తీసుకున్నారు. తనిఖీలో కానిస్టేబుళ్లు, హోంగార్డులు ఉన్నారు.


ఆధ్యాత్మికం

ఘనంగా రేణుకాఎల్లమ్మ కల్యాణం



పెద్దకొడప్‌గల్: బేగంపూర్‌లోని రేణుకాఎల్లమ్మ ఆలయంలో అమ్మవారి కల్యాణాన్ని భక్తులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివశక్తులు విన్యాసాలు చేశారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాలభైరవ స్వామికి సింధూర పూజలు



రామారెడ్డి: ఇసన్నపల్లి(రామారెడ్డి)లోని కాలభైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభుగుప్తా, అర్చకులు శ్రీనివాస శర్మ, వంశీకృష్ణశర్మ, జూనియర్ అసిస్టెంట్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీ ఆలయంలో పూజలు

కామారెడ్డి రూరల్: పట్టణ పరిధిలోని ఇల్చిపూర్ శివారులో కొలువుదీరిన శ్రీ సరస్వతీ మా త ఆలయంలో వనితా గ్రూప్–2 మహిళా సంఘం సభ్యులు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు దత్తాద్రిశర్మ, మో హన్ ప్రమోద్‌శర్మ, విజయపాండే ఆధ్వర్యంలో అమ్మవారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మహిళలు కుంకుమ పూజ చేపట్టారు. ఆలయ నిర్మాణ దాత పార్శి విఠల్ పటేల్, కోలాల సిద్ధాగౌడ్, రొండ్ల నారాయణరెడ్డి, మహేశ్, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా పాశుపత రుద్రయాగం

కామారెడ్డి రూరల్: మున్సిపల్ పరిధిలోని కల్కినగర్‌లో ఉన్న కోటిలింగేశ్వర అభయ ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో మాస శివరాత్రిని పురస్కరించుకుని ఆలయ అర్చకుడు మశ్చేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం పాశుపత రుద్రయాగం నిర్వహించారు. లోకకల్యాణార్థం యాగం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో దొడ్లె మల్లేశ్, నవీన్, కుమ్మరి అనిల్, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.